క్లుప్తంగా

జయప్రదం చేయాలి

నాగారం : హుజూర్‌నగర్‌లో ఈ నెల 10, 11, 12 తేదీలలో నిర్వహించే సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీపీఎం పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేస్తోందన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలతోనే నేడు బూర్జువా పార్టీలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు మండలం నుంచి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు గుడపూడి వెంకటేశ్వర్లు, మల్లయ్య, కండె భిక్షం, మహేందర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు



ఎంపీ చామలకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రేఖ, పద్మ

అర్వపల్లి : భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పదవీకాలం ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ, అడివెంల మాజీ సర్పంచ్ మడ్డి పద్మలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎంపీ చామల పార్లమెంట్‌లో 100శాతం హాజరుతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు. ఈ ప్రాంతానికి చెందిన 79 ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేశారని తెలిపారు.

అందుబాటులో విత్తనాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని పీఏసీఎస్‌లో జీలుగతోపాటు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సీఈఓ ఊర సత్యనారాయణ తెలిపారు. గురువారం పీఏసీఎస్‌లో విలేకరులతో మాట్లాడారు. జీలుగ 30 కిలోల బస్తాలు, ఎంటీయూ 1010, కేఎన్ఎం 118, ఎంటీయూ 1290, జేజీఎల్ 24423, బీపీటీ 5204 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని సూచించారు.

డ్రగ్స్ నిర్మూలనపై ప్రచారం



అవగాహన కల్పిస్తున్న రాచకొండ ప్రభాకర్

సూర్యాపేట : పట్టణంలోని కుడకుడ రోడ్డు ఎస్టీఎం క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న క్రికెట్ పోటీల సందర్భంగా నిర్వాహకులకు, క్రీడాకారులకు మత్తు పదార్థాల నిర్మూలనపై గురువారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం, గంజాయి, డ్రగ్స్ వంటి ఆరోగ్యానికి హాని కలిగించే వాటికి దూరంగా ఉండాలని అన్నారు. నో డ్రగ్స్ - సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌పీఈయూ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల దేవరాజు, ఉపాధ్యాయులు రవీందర్, ఆర్గనైజర్లు మణి, దేవేందర్, ఉప్పి, వీరబాబు, రాజు, ఆనంద్, అరుణ్ పాల్గొన్నారు.

ఇళ్ల పనుల పరిశీలన

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను గురువారం తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఈ గ్రామంలో 110 ఇళ్లు మంజూరు కాగా 57 ఇళ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ రామరాజు జలేందర్‌రావు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



సూర్యాపేట అర్బన్ : ర్యాలీలో పాల్గొన్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు, అధికారులు



ఆత్మకూర్(ఎస్) : మొక్క నాటి నీరు పోస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

సూర్యాపేట అర్బన్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సలహాదారుడు జె.శశిధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కొత్త బస్టాండ్ వరకు వాక్ ఫర్ బెటర్ ఎన్విరాన్‌మెంట్ అంశంపై ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం దశరథ ఫౌండేషన్ కొరిపల్లి కృష్ణ సహకారంతో ఉచితంగా చేతి సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, బొలిశెట్టి మధు, గుండూరి కృపాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, వనమాల వెంకటేశ్వర్లు, మీలా మహదేవ్, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, అనంతుల సువర్ణలక్ష్మి, ముప్పారపు విజయలక్ష్మి, శిరీష, అలేఖ్య, యామా రజని, రాధాకృష్ణరెడ్డి, మమత, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడొద్దు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని, మొక్కలను పెంచాలని, చేతి సంచి ఉపయోగించాలని, ఇంకుడుగుంతలు తీసుకుని భూగర్భ జలాలను కాపాడుకోవాలని గ్రీన్‌క్లబ్ ఫౌండర్ ముప్పారపు నరేందర్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బాలభవన్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ఫౌండర్ ముప్పారపు నరేందర్, కార్యదర్శి తోట కిరణ్, దాసరి ఎల్లయ్య, ఉమ, సత్యనారాయణ సింగ్, అనిల్, సాయి, వీరు, పద్మ పాల్గొన్నారు.

తుంగతుర్తి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండీ గౌస్ పాషా కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలను పరిరక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, ఉపాధ్యక్షుడు కారింగుల వెంకటేశ్వర్లు, సీఐలు నరసింహారావు, రఘువీర్ రెడ్డి, న్యాయవాదులు రణధీర్, రాజారామ్, రవికుమార్, వజీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించడంతోపాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. చెట్ల పెంపకంతో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు చేతి సంచులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంద్యాల సైదులు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పందిరి రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాటి కరుణాకర్ రెడ్డి, తూడి సారయ్య, బానోత్ బిక్కు నాయక్, చందా కృష్ణమూర్తి, సకినాల వెంకన్న, గుంటూరు వీరస్వామి, గోపగాని భాను ప్రకాష్, ఆరెంపుల వంశీ, భయ్యా లింగయ్య, మోరపాక లింగయ్య, కోటేశ్వరరావు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ టి. గోపి కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోమటిపల్లి, సూర్యానాయక్‌తండా తదితర గ్రామాల్లో గురువారం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలకు నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ శివరంజని, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో జూనియర్ సివిల్ కోర్టు ఎదుట మొక్క నాటుతున్న జడ్జి ఎండీ గౌస్ పాషా



అర్వపల్లి : కోమటిపల్లిలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న అధికారులు, సిబ్బంది



పెన్‌పహాడ్‌లో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరావు, తదితరులు

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం ముఖ్యం

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



హెల్త్ క్యాంపును పరిశీలిస్తున్న కలెక్టర్

సూర్యాపేట : 'పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యం.. వారు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుంది' అని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పేర్కొన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును ఆయన పరిశీలించి కార్మికుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్యాంపులో ఎవరికైనా రోగం బయట పడితే వారిని ఆసుపత్రికి పంపించి మెరుగైన వైద్యం అందించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించడంతోపాటు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి పి. రాంబాబు, కమిషనర్ బి.శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డాక్టర్ మల్సూర్, డాక్టర్ ప్రవళిక, గౌస్, ఎస్.ఎస్.ఆర్ ప్రసాద్, యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా సంతోషిమాత ఆలయ బ్రహ్మోత్సవం



శ్రీసంతోషిమాత ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సూర్యాపేట : పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామ కృష్ణశర్మ శ్రీసంతోషిమాత, శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ లక్ష్మీగణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానస దేవి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన, పుష్పార్చన, గాజుల పూజ, పసుపు కొమ్ముల పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర, లలిత, గణపతి హోమం నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమం జరిపారు. శ్రీసంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, బేలీదే అశోక్, దేవరశెట్టి సోమయ్య, యమ వెంకటేశ్వర్లు, మహంకాళి ఉపేందర్, గోపారపు రాజు, నాగమణి, సూర్యకళ, పద్మ, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

గోరక్షకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి



ర్యాలీలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

తాళ్లగడ్డ(సూర్యాపేట) : రాష్ట్ర ప్రభుత్వం గోరక్షకులపై వేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని బజరంగ్‌దళ్ రాష్ట్ర సహ సంయోజక్ కన్నెబోయిన వెంకట్ అన్నారు. తెలంగాణ పోలీసులు గోరక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడానికి నిరసనగా గురువారం సాయంత్రం స్థానిక శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయం నుంచి శ్రీ భక్తాంజనేయ స్వామివారి ఆలయం వరకు గోవులతో కలిసి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కారింగుల ఉపేందర్, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ పసునూరి దినేష్ బాబు, చలమల నరసింహ, చింత వెంకన్న, చంద్రావతి, దేవిక, శ్రీరంగ రాము పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

తుంగతుర్తి : వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, గత సంవత్సరం చేసిన పనులకు కూడా ఇంతవరకు కూలి పడని పరిస్థితి ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి రూ.500 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ఉపాధిహామీ కూలీలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వేర్పుల లక్ష్మన్న, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు వేర్పుల పరశురాం, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకురాలు పేర్ల మల్లమ్మ, నాయకులు కందుకూరి కొండయ్య, తలారి మీనయ్య, వెంకటయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అమరులను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు



మాట్లాడుతున్న డేవిడ్ కుమార్

ఆత్మకూర్ (ఎస్) : ప్రజల కోసం, వ్యవస్థ మార్పు కోసం పనిచేస్తూ అమరులైన వారిని ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు వీరబోయిన లింగన్న సంతాప సభను గురువారం మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాస్త్రీయ విద్యా విధానం లక్ష్యంగా లింగన్న తన పోరాటాన్ని విద్యార్థి దశలోనే కొనసాగించారని తెలిపారు. రాష్ట్ర నేతగా ఎదిగిన లింగన్న అకాల మరణం విద్యార్థి లోకానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధగాని వెంకన్న, గంట నాగయ్య, కొనుకుంట్ల సైదులు, ఉదయగిరి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, దేశోజ్ మధు, కంచనపల్లి సైదులు, జిలేరు, పుల్లూరు సింహాద్రి, బండి రవి, నరసక్క, భరత్, ఉదయ్, వీరబోయిన రమేష్, రవి, గోపాల్, పవన్, పల్లవి, వంశీ, లక్ష్మక్క పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు



నాగారంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ కృష్ణకాంత్, ఎస్ఐ ఐలయ్య

నాగారం : ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయశాఖ అధికారి కృష్ణకాంత్, ఎస్ఐ ఐలయ్య హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పోలీసులు, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు విక్రయించినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. డీలర్లు విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్‌లను సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఎరువులు, విత్తనాల స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్యూబాకు అండగా నిలబడతాం

సూర్యాపేట అర్బన్ : క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడంతో ఆ దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నదని, వారిని ఆదుకునేందుకు సీపీఎం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి వసులు చేస్తున్నామని సీపీఎం వాణిజ్య భవన్‌శాఖ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం వాణిజ్య భవన్ వద్ద విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అమెరికాకు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న కమ్యూనిస్టు దేశాన్ని లేకుండా చేయాలనే ఉద్దేశంతో అమెరికా ఇలాంటి చర్యలకు పాల్పడుతోందన్నారు. కార్యక్రమంలో వాణిజ్య భవన్ శాఖ నాయకులు గోగుల సురేష్, చిత్రం భద్రమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి బడిబాట

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలవ్యాప్తంగా శుక్రవారం నుంచి ఈ నెల 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బి. బాలునాయక్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మార్సీలో విలేకరులతో మాట్లాడారు. బడిబాట కార్యక్రమాన్ని పండుగలా జరుపనున్నట్లు చెప్పారు. ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు ఏర్పాటు చేస్తున్న చెప్పారు.

అర్వపల్లి స్కూల్‌ను ఆదరించాలి

అర్వపల్లి: జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు చేరాలని ఆ పాఠశాల పీడీ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేష్ కోరారు. గురువారం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. టెన్త్ ఫలితాల్లో నియోజకవర్గంలోనే అత్యధిక మార్కులు తమ విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



తాళ్లగడ్డ (సూర్యాపేట) : టేకుమట్లలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



అర్వపల్లి : తిమ్మాపురంలో జరిగిన సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ వేణుమాధవరావు

తాళ్లగడ్డ(సూర్యాపేట) : రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం టేకుమట్లలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు. జూన్ 3వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ గోపి, సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరిప్రసాద్ కోరారు. గురువారం వెలిశాల, సిద్ధిసముద్రం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతుల నుంచి 128 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ఐలు జార్జిరెడ్డి, సుజిత్ రెడ్డి, శ్రీశైలం, రవికాంత్ పాల్గొన్నారు.

భూభారతి సదస్సులను పరిశీలించిన ఆర్డీఓ

అర్వపల్లి : పర్సాయపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తిమ్మాపురంలో జరిగిన సదస్సును సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు సందర్శించారు. రైతులకు భూభారతి సదస్సు ఉద్దేశాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 204 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ యాదగిరి, గిర్దావర్‌లు జలేందర్‌రావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారం : భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్‌రావు అన్నారు. గురువారం పసునూర్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ గ్రామసభను సందర్శించారు. రైతుల నుంచి 154 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌బేగం, ఆర్ఐ అల్లావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : భూభారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దయానందం అన్నారు. గురువారం రావులపల్లి, సంగెం గ్రామాల్లో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. రావులపల్లిలో 115, సంగెంలో 53 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్ రెడ్డి, శ్రీను, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్ పాల్గొన్నారు.

మద్దిరాల : భూభారతి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ కంఠమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు గోరెంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తహసీల్దార్ లాలు అన్నారు. గురువారం మహ్మదాపురం, పొట్లపహాడ్ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మహ్మదాపురంలో 78, పొట్లపహాడ్‌లో 67 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాధా, ఆర్ఐలు రంజిత్‌రెడ్డి, అజీజాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : భూభారతి రెవెన్యూ సదస్సులు మండలంలో మూడవరోజు కొనసాగాయి. గురువారం మక్తాకొత్తగూడెం, ఇస్తాళాపురం గ్రామాలలో సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఆర్ఐలు ప్రదీప్ రెడ్డి, స్వప్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ : భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంతోపాటు మాచనపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

- ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే నాటేందుకు అధికారుల ఏర్పాట్లు



కొత్తగూడెం నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు



నర్సరీలో పెరుగుతున్న గులాబీలు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమానికి అధికారులు సిద్ధమయ్యారు. ప్రతి సంవత్సరం వన మహోత్సవం జూన్ మాసంలో ప్రారంభమవుతోంది. వర్షాలు సమృద్ధిగా కురిసిన వెంటనే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతారు. ప్రతి సంవత్సరంలాగే ఈసారికూడా మొక్కలు నాటడానికి ఆరు నెలల ముందు నుంచే మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టారు.

24నర్సరీలు ఏర్పాటు..

తుంగతుర్తి మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక్కో నర్సరీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మండలంలో ఉన్న మొత్తం నర్సరీలో 2,53,885 మొక్కలను పెంచడానికి గత ఆరు నెలల క్రితమే నిర్ణయించారు. కానీ వేసవి వడగాలులు, ఎండలకు 90శాతం మొక్కలు మాత్రమే పెరిగాయి. మిగిలిన 10శాతం మొక్కల కోసం సంచుల్లో మళ్లీ విత్తనాలు నాటారు.

రకరకాల మొక్కలు..

మండలంలోని 24నర్సరీలలో రకరకాల మొక్కలను పెంచుతున్నారు. అడవి తంగేడు, కానుగ, మునగ, దానిమ్మ, జామ, గులాబీ, రణపాల, గన్నేరు మొక్కలను పెంచుతున్నారు. గత సంవత్సరం నాటిన మొక్కలు సుమారుగా 80శాతం వరకు బతికి ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈసారి వర్షాలు అధికంగా పడగానే మొక్కలను నాటేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఈ మొక్కలను ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, రోడ్ల వెంట, చెరువు కట్టల వెంట నాటేందుకు స్థలాలను ముందుగానే గుర్తించారు. పూల మొక్కలను గ్రామంలో ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే నానుడి నేటి తరానికి ఎంతో ఉపయోగపడుతుంది. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రతిఒక్కరూ మొక్కలను పెంచితేనే పర్యావరణం మనకు అనుకూలంగా ఉంటుందని అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నాటేందుకు సిద్ధంగా ఉన్నాం



వనమహోత్సవానికి సర్వం సిద్ధం చేసుకున్నాం. ప్రభుత్వం తేదీ లు ప్రకటించగానే వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపడతాం. గతంలో నాటగా ఎండిపోయిన మొక్కల స్థానాల్లో నూతన మొక్కలు నాటుతాం. గ్రామాల్లో నూతన ప్రదేశాలను ఎంపిక చేసి మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.

– శేషుకుమార్, ఎంపీడీఓ, తుంగతుర్తి

సంక్షిప్త సమాచారం

శంకర్‌కు సన్మానం

అర్వపల్లి : బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కూర శంకర్‌ను గురువారం సూర్యాపేటలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాపా రవికుమార్, మల్లెపాక సాయిబాబ, మండల ప్రధాన కార్యదర్శి నల్లగుంట్ల నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలకు వేలం

తుంగతుర్తి : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు. 20 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించగా 18 వాహనాలను పలువురు దక్కించుకున్నారని తెలిపారు. వేలం ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.2,90,280 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత, డీటీఎఫ్ సీఐ స్టీఫెన్ సన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అర్వపల్లి : అర్వపల్లిలోని విజ్ఞాన్ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ హరికుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఐటీఐలో విలేకరులతో మాట్లాడారు. 2024-25 విద్యాసంవత్సరానికిగాను 5వ విడతలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థులు ఈ నెల 28లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని టెన్త్ పాస్‌మెమో, పాస్‌ఫొటో తదితర పత్రాలను ఐటీఐలో సమర్పించాలని సూచించారు.

సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలి

నూతనకల్ : ఈ నెల4న నిర్వహించే సీపీఐ 4వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహిస్తున్న మహాసభలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ హాజరవుతున్నారని తెలిపారు.